


# మిడ్జిల్‌లో బీజేపీ కార్యక్రమాల జోరు..

## ఎంపీ డీకే అరుణ పర్యటనపై ఉత్కంఠ



**మిడ్జిల్, జులై 01, (నేటి దర్శిని ప్రతినిధి) :** మిడ్జిల్ మండలంలో బీజేపీ కార్యక్రమాలు జోరందుకున్నాయని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 8న మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ మిడ్జిల్ మండలంలో పర్యటించనున్నారని పేర్కొన్నారు. ఎంపీ పర్యటన నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొన్నదని అన్నారు. ఈ సందర్భంగా మిడ్జిల్ మండలంలోని మున్ననూర్ గ్రామానికి చెందిన కొప్పునూరి రాము అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారని తెలిపారు. మంజూరైన చెక్కును బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం రామును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎంపీ పర్యటనతో రాజకీయంగా కొత్త ఉత్సాహం నెలకొనడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రాజేశ్వర్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల అధ్యక్షులు నరేష్ నాయక్, ప్రధాన కార్యదర్శులు వాసుదేవ్, నాయకులు వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, దామోదర్ రెడ్డి, లాలు, నాగేష్, శివ, కిషన్, విష్ణు నాయక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో జరిగే కాంగ్రెస్ విజయోత్సవ సభను విజయవంతం చేయండి

- మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు



**ఆమనగల్లు,జులై01(నేటి దర్శిని):** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లురవి ఆధ్వర్యంలో చేపట్టిన రెండు బస్సుయాత్రల ముగింపు సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో ఈ నెల రెండున గురువారం జరిగే కాంగ్రెస్ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఆమనగలు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు కోరారు. ఆమనగల్ పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుర్రం కేశవులు మాట్లాడుతూ గత నెల రెండున రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల విజయాలను ప్రజలకు వివరించేందుకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అలంపూర్ లోని జోగులాంబ దేవాలయం నుంచి బస్సు యాత్ర ప్రారంభించడం జరిగిందని చెప్పారు. అలాగే మహనీయుల చరిత్రను ప్రజలకు వివరించేందుకు మరో బస్సు యాత్ర గత నెల రెండున మైసిగండిలో ప్రారంభించడం జరిగిందని ఆయన వివరించారు. రెండు బస్సుయాత్రల ముగింపు సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పాల్గొంటారని కేశవులు అన్నారు. బహిరంగ సభకు కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జగన్, మానయ్య, కృష్ణా నాయక్,కాలే మల్లయ్య, ఫరీద్, హలీం, బలరాం, శ్రీను నాయక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి

- ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది: మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ చందంపేట, జూలై 1 (నేటి దర్శిని):** ప్రతి ఒక్కరూ శ్రీ అంజనేయ స్వామి అనుగ్రహాన్ని పొందాలని, ఆధ్యాత్మిక జీవన విధానమే మానసిక ప్రశాంతతకు మూలమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం చందంపేట మండలం ఉస్మాన్‌కుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంజనేయస్వామి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోని ఆలయాలకు పునర్వైభవం వచ్చిందని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు విశేష ప్రాధాన్యం కల్పించడంతో పాటు, దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణం, జీర్ణోద్ధరణ పనులు విస్తృతంగా చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలోని 4,805 దేవాలయాలకు ధూప, దీప, నైవేద్యాల నిర్వహణ కోసం ప్రతి ఆలయానికి నెలకు రూ.6 వేల గౌరవ వేతనం అందజేసినట్లు గుర్తు చేశారు. అందులో రూ.2 వేలు నిత్య పూజల కోసం, రూ.4 వేలు అర్చకుల గౌరవ వేతనంగా కేటాయించారని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు అనంతరం ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, కామన్ గుడ్ ఫండ్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టారని, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, కేతావత్ శంకర్ నాయక్, సర్పంచ్ సత్యనారి, రామావత్ మోహన్ కృష్ణ, కేతావత్ రమేష్, లోటావత్ బీమా నాయక్, దాసు భావోజీ, ఉప సర్పంచ్ అను అతిరాం, ఫకీరా నాయక్, కేతావత్ హేము నాయక్, మంగ్య నాయక్, చందర్, లక్క, జబ్బర్, బిచ్చు, మంగతా, భాషా, జైల్ సింగ్, అరుణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వే బ్రిడ్జ్ ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి





**మిడ్జిల్, జులై 01, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** ఊర్కొండ మండల కేంద్రంలో స్టేజ్ దగ్గర శ్రీనివాస్ రెడ్డి నిర్మించిన నూతన వే బిర్జ్ (కాంట) ప్రారంభించిన రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డ అసోసియేషన్ అధ్యక్షులు కరాటి అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షులు సర్పంచులు మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు మండల నాయకులు వార్డు సభ్యులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఆమనగల్లు లయన్స్ క్లబ్ వారిచే ప్రభుత్వ వైద్యులకు సన్మానం



**ఆమనగల్లు,జులై01(నేటి దర్శిని):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారిచే డాక్టర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ దవఖానా లోని డాక్టర్లు నాగరాజు,కృష్ణవేణి, శ్రీకాంత్ కు శాలువాలతో సన్మానించి వారిని అభినందించి సంతోషాన్ని వ్యక్తపరిచారు. వైద్యులు చేసే సేవలు వెలకట్టలేనివని, నిబద్ధతతో పనిచేస్తూ రోగుల జీవితాల్లో వెలుగులను నింపుతున్న వైద్యులు అందరికీ ఆదర్శప్రాయమనీ లయన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంగలి బాలకృష్ణ, బికుమాండ్ల యాదయ్య,చంద్రశేఖర్, సుధీర్ రెడ్డి,ఉప్పల రాములు, పాష,ఆస్పత్రి సిబ్బంది ఇందిర, గుజ్జరి శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లపై పర్యటన స్థలాన్ని పరిశీలన

- మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్





**మిడ్జిల్, జులై 01, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలో జూలై 4వ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు మరియు ఇతర కార్యక్రమాల సమన్వయంపై జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ పర్యటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పర్యటన ప్రాంతంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వాహన పార్కింగ్, ప్రజల రాకపోకలు, అధికారుల సమన్వయం తదితర అంశాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంధ్య, = ర దీ అధికారి, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ సంబంధిత అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో బైక్ డీ యువకుడు మృతి



**ఆమనగల్లు,జులై01(నేటి దర్శిని);** ఆటో బైక్ ని ఢీ కొట్టడంతో మృతి చెందిన ఘటన ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి వద్ద బుధవారం చోటుచేసుకుంది. ఆమనగల్లు నుండి ఆకుతోటపల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మల్లేష్ (28) ఎదురుగా వస్తున్న ఆటో డీ కొట్టడంతో మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

